# ఆదికాండము 24 వ అధ్యాయము

## అబ్రాహాము కుమారునికి భార్య కొరకు అణ్వేషణ

అబ్రాహాము బహుకాలము గడిచిన వృద్ధుడైయుండెను. అన్ని విషయములలోను యెహోవా అబ్రాహామును ఆశీర్వదించెను.
2 అప్పుడు అబ్రాహాము తనకు కలిగిన సమస్తమును ఏలుచుండిన తన యింటిపెద్ద దాసునితో నీ చెయ్యి నా తొడక్రింద పెట్టుము;
3 నేను ఎవరిమధ్య కాపురమున్నానో ఆ కనానీయుల కుమార్తెలలో ఒకదానిని నా కుమారునికి పెండ్లిచేయక 4 నా స్వదేశమందున్న నా
బంధువుల యొద్దకు వెళ్లి ఇస్సాకను నా కుమారునికి భార్యను తెచ్చునట్లు ఆకాశము యొక్క దేవుడును భూమియొక్క దేవుడునైన
యెహోవా తోడని నీ చేత ప్రమాణము చేయించెదననెను. 5 ఆ దాసుడు- ఈ దేశమునకు నా వెంట వచ్చుటకు ఒకవేళ ఆ స్త్రీ ఇష్టపడని
యెడల నీవు బయలుదేరి వచ్చిన ఆ దేశమునకు నేను నీ కుమారుని తీసికొని పోవలెనా అని అడుగగా 6 అబ్రాహాము- అక్కడికి నా
కుమారుని తీసికొని పోకూడదు సుమీ. 7 నా తండ్రి యింటనుండియు నేను పుట్టిన దేశము నుండియు నన్ను తెచ్చి నాతో మాటలాడి
-నీ సంతానమునకు ఈ దేవము నిచ్చెదనని ప్రమాణముచేసి నాతో చెప్పిన పరలోకపు దేవుడగు యెహోవా తన దూతను నీకు ముందుగా
పంపును; అక్కడ నుండి నీవు నా కుమారునికి భార్యను తీసికొనివచ్చెదవు. 8 అయితే నీ వెంట వచ్చుటకు ఆ స్త్రీ ఇష్టపడని యెడల
ఈ ప్రమాణము నుండి విడుదల పొందెదవు గాని నీవు నా కుమారుని అక్కడికి తీసికొని పోకూడదని అతనితో చెప్పెను. 9 ఆ దాసుడు
తన యజమానుడగు అబ్రాహాము తొడక్రింద తన చెయ్యి పెట్టి యీ సంగతి విషయమై ప్రమాణము చేసెను.

**Chapter 24:*Abraham's care for Isaac's marriage.*** 24:1 And Abraham was old, *and* well stricken in age: and the LORD had blessed Abraham in all things. 24:2 And Abraham said unto his eldest servant of his house, that ruled over all that he had, Put, I pray thee, thy hand under my thigh: 24:3 And I will make thee swear by the LORD, the God of heaven, and the God of the earth, that thou shalt not take a wife unto my son of the daughters of the Canaanites, among whom I dwell: 24:4 But thou shalt go unto my country, and to my kindred, and take a wife unto my son Isaac. 24:5 And the servant said unto him, Peradventure the woman will not be willing to follow me unto this land: must I needs bring thy son again unto the land from whence thou camest? 24:6 And Abraham said unto him, Beware thou that thou bring not my son thither again. 24:7 The LORD God of heaven, which took me from my father's house, and from the land of my kindred, and which spake unto me, and that sware unto me, saying, Unto thy seed will I give this land; he shall send his angel before thee, and thou shalt take a wife unto my son from thence. 24:8 And if the woman will not be willing to follow thee, then thou shalt be clear from this my oath: only bring not my son thither again. 24:9 And the servant put his hand under the thigh of Abraham his master, and sware to him concerning that matter.

## అబ్రాహాముసేవకుడు ప్రారంభించిన అణ్వేషణ

10 అతడు తన యజమానుని ఒంటెలలో పది ఒంటెలను తన యజమానుని ఆస్తిలో శ్రేష్ఠమైన నానావిధములగు వస్తువులను
తీసికొని పోయెను. అతడులేచిఅరామ్నహరయిము లోనున్న నాహోరు పట్టణముచేరి 11 సాయంకాలమందు స్త్రీలు నీళ్లు చేదుకొనవచ్చు
వేళకు ఆ ఊరి బయటనున్న నీళ్లబావి యొద్ద తన ఒంటెలను మోకరింపచేసి యిట్లనెను 12- నా యజమానుడగు అబ్రాహాము
దేవుడవైన యెహోవా, నేనువచ్చిన కార్యమును త్వరలో సఫలము చేసి నా యజమానుడగు అబ్రాహాము మీద అనుగ్రహము చూపుము.
13 చిత్తగించుము, నేను ఈ నీళ్ల ఊటయొద్ద నిలుచు చున్నాను; ఈ ఊరివారి పిల్లలు నీళ్లు చేదుకొనుటకు వచ్చుచున్నారు. 14 కాబట్టి-
నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా -నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్లు పెట్టెదనని యే చిన్నది
చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండును గాక, అందువలన నీవు నా యజమానుని మీద
అనుగ్రహము చూపితివని తెలిసికొందుననెను. 15 అతడు మాటలాడుట చాలింపకముందే అబ్రాహాము సహోదరుడైన నాహోరు
భార్యయగు మిల్కా కుమారుడైన బెతూయేలుకు పుట్టిన రిబ్కా కడవ భుజము మీద పెట్టుకొని వచ్చెను. 16 ఆ చిన్నది మిక్కిలి చక్కనిది;
ఆమె కన్యక, ఏ పురుషుడును ఆమెను కూడలేదు; ఆమె ఆ బావిలోనికి దిగిపోయి కడవను నీళ్లతో నింపుకొని యెక్కి రాగా 17 ఆ
సేవకుడు ఆమెను ఎదుర్కొనుటకు పరుగెత్తి- నీ కడవలో నీళ్లు కొంచెము దయచేసి నన్ను త్రాగనిమ్మని అడిగెను. 18 అందుకామె-
అయ్యా త్రాగుమని చెప్పి త్వరగా తన కడవను చేతిమీదికి దించుకొని అతనికి దాహమిచ్చెను. 19 మరియు ఆమె అతనికి దాహమిచ్చిన
తరువాత-నీ ఒంటెలు త్రాగుమట్టుకు వాటికిని నీళ్లు చేదిపోయుదునని చెప్పి 20 త్వరగా గాడిలో తన కడవ కుమ్మరించి తిరిగి చేదుటకు
ఆ బావికి పరుగెత్తుకొని పోయి అతని ఒంటెలన్నిటికి నీళ్లు చేదిపోసెను. 21 ఆ మనుష్యుడు ఆమెను తేరి చూచి తన ప్రయాణమును
యెహోవా సఫలము చేసెనో లేదో తెలిసికొనవలెనని ఊరకుండెను. 22 ఒంటెలు త్రాగుటయైన తరువాత ఆ మనుష్యుడు అరతులము
ఎత్తుగల బంగారపు ముక్కు కమ్మిని, ఆమె చేతులకు పది తులముల ఎత్తుగల రెండు బంగారు కడియములను తీసి 23- నీవు ఎవరి
కుమార్తెవు? దయచేసి నాతో చెప్పుము; నీ తండ్రియింట మేము ఈ రాత్రి బసచేయుటకు స్థలమున్నదా అని అడిగెను. 24 అందుకామె

-నేను నాహోరుకు మిల్కా కనిన కుమారుడగు బెతూయేలు కుమార్తెననెను. 25 మరియు ఆమె - మాయొద్ద చాలా గడ్డియు మేతయు రాత్రి బసచేయుటకు స్థలమును ఉన్నవనగా 26 ఆ మనుష్యుడు తన తలవంచి యెహోవాకు మ్రొక్కి-అబ్రాహామను నా యజమానుని దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక; 27 ఆయన నా యజమానునికి తన కృపను తన సత్యమును చూపుట మానలేదు; నేను త్రోవలో నుండగానే యెహోవా నా యజమానుని బంధువుల యింటికి నన్ను నడిపించెననెను. 28 అంతట ఆ చిన్నది పరుగెత్తికొని పోయి యీ మాటలు తన తల్లి యింటివారికి తెలిపెను.

***The journey of Abraham's servant to Mesopotamia, His meeting with Rebekah*** 24:10 And the servant took ten camels of the camels of his master, and departed; for all the goods of his master *were* in his hand: and he arose, and went to Mesopotamia, unto the city of Nahor. 24:11 And he made his camels to kneel down without the city by a well of water at the time of the evening, *even* the time that women go out to draw *water.* 24:12 And he said, O LORD God of my master Abraham, I pray thee, send me good speed this day, and shew kindness unto my master Abraham. 24:13 Behold, I stand *here* by the well of water; and the daughters of the men of the city come out to draw water: 24:14 And let it come to pass, that the damsel to whom I shall say, Let down thy pitcher, I pray thee, that I may drink; and she shall say, Drink, and I will give thy camels drink also: *let the same be* she *that* thou hast appointed for thy servant Isaac; and thereby shall I know that thou hast shewed kindness unto my master. 24:15 And it came to pass, before he had done speaking, that, behold, Rebekah came out, who was born to Bethuel, son of Milcah, the wife of Nahor, Abraham's brother, with her pitcher upon her shoulder. 24:16 And the damsel *was* very fair to look upon, a virgin, neither had any man known her: and she went down to the well, and filled her pitcher, and came up. 24:17 And the servant ran to meet her, and said, Let me, I pray thee, drink a little water of thy pitcher. 24:18 And she said, Drink, my lord: and she hasted, and let down her pitcher upon her hand, and gave him drink. 24:19 And when she had done giving him drink, she said, I will draw *water* for thy camels also, until they have done drinking. 24:20 And she hasted, and emptied her pitcher into the trough, and ran again unto the well to draw *water,* and drew for all his camels. 24:21 And the man wondering at her held his peace, to wit whether the LORD had made his journey prosperous or not. 24:22 And it came to pass, as the camels had done drinking, that the man took a golden earring of half a shekel weight, and two bracelets for her hands of ten *shekels* weight of gold; 24:23 And said, Whose daughter *art* thou? tell me, I pray thee: is there room *in* thy father's house for us to lodge in? 24:24 And she said unto him, I *am* the daughter of Bethuel the son of Milcah, which she bare unto Nahor. 24:25 She said moreover unto him, We have both straw and provender enough, and room to lodge in. 24:26 And the man bowed down his head, and worshipped the LORD. 24:27 And he said, Blessed *be* the LORD God of my master Abraham, who hath not left destitute my master of his mercy and his truth: I *being* in the way, the LORD led me to the house of my master's brethren. 24:28 And the damsel ran, and told *them of* her mother's house these things.

## వివాహానికి రిబ్కా మరియు వారి బంధువుల సమ్మతి

29 రిబ్కాకు లాబానను నొక సహోదరుడుండెను. అప్పుడు లాబాను ఆ బావిదగ్గర వెలుపటనున్న ఆ మనుష్యుని యొద్దకు పరుగెత్తి కొని పోయెను. 30 అతడు ఆ ముక్కు కమ్మిని తన సహోదరి చేతులనున్న ఆ కడియములను చూచి-ఆ మనుష్యుడు ఈలాగు నాతో మాటలాడెనని తన సహోదరియైన రిబ్కా చెప్పిన మాటలు విని ఆ మనుష్యుని యొద్దకు వచ్చెను. అతడు ఆ బావియొద్ద ఒంటెల దగ్గర నిలిచియుండగా31 లాబాను-యెహోవావలనఆశీర్వదింప బడినవాడా, లోపలికి రమ్ము; నీవు బయట నిలువనేల? ఇల్లును ఒంటెలకు స్థలమును నేను సిద్ధము చేయించితిననెను. 32 ఆ మనుష్యుడు ఇంటికి వచ్చినప్పుడు లాబాను ఒంటెల గంతలు విప్పి ఒంటెలకు గడ్డియు మేతయు కాళ్లు కడుగుకొనుటకు అతనికిని అతనితోకూడ నున్నవారికిని నీళ్లు ఇచ్చి33 అతనికి భోజనము పెట్టించెను గాని అతడు-నేను వచ్చిన పనిచెప్పక మునుపు భోజనము చేయననగా లాబాను -చెప్పుమనెను. 34 అంతట అతడిట్లనెను- నేను అబ్రాహాము దాసుడను, యెహోవా నా యజమానుని బహుగా ఆశీర్వదించెను గనుక అతడు గొప్పవాడాయెను; 35 అతనికి గొఱ్ఱెలను గొడ్లను వెండి బంగారములను దాసదాసీజనమును ఒంటెలను గాడిదలను దయచేసెను. 36 నా యజమానునికి కుమారుని కనెను; నా యజమానుడు తనకు 37 కలిగినది యావత్తును అతనికిచ్చి యున్నాడు;37 మరియు నా యజమానుడు నాతో-నేను ఎవరి దేశమందు నివసించు చున్నానో ఆ కనానీయుల పిల్లలలో ఒకపిల్లను నా కుమారునికి పెండ్లి చేయవద్దు. 38 అయితే నా తండ్రి యింటికిని నా వంశస్థుల యొద్దకును వెళ్లి నా కుమారునికి పెండ్లి చేయుటకు ఒక పిల్లను తీసికొని రావలెనని నాచేత ప్రమాణము చేయించెను. 39 అప్పుడు నేను నా యజమానునితో -ఆ స్త్రీ నావెంట రాదేమో అని చెప్పినందుకు 40 అతడు -ఎవని సన్నిధిలో నేను జీవించుచున్నానో ఆ యెహోవా నీతోకూడ తన దూతను పంపి నీ ప్రయాణము సఫలము చేయును గనుక నీవు నా వంశస్థులలో నా తండ్రి యింటనుండి నా కుమారునికి భార్యను తీసికొని వచ్చెదవు 41 నీవు నా వంశస్థుల యొద్దకు వెళ్లితివా యీ ప్రమాణము విషయములో ఇక నీకు బాధ్యత ఉండదు, వారు ఆమెను ఇయ్యనియెడల కూడ ఈ ప్రమాణము విషయములో నీకు బాధ్యత ఉండదని చెప్పెను. 42 నేను నేడు ఆ బావి యొద్దకు వచ్చి - అబ్రాహామను నా యజమానుని దేవుడవైన యెహోవా, నా ప్రయాణమును నీవు సఫలము చేసిన యెడల 43 నేను ఈ నీళ్లబావి యొద్ద నిలిచియుండగా నీళ్లు చేదుకొనుటకు వచ్చిన చిన్నదానితో నేను- నీవు దయచేసి నీ కడవలో నీళ్లు కొంచెము నన్ను త్రాగనిమ్మని చెప్పునప్పుడు 44- నీవు త్రాగుము నీ ఒంటెలకును చేదిపోయుదునని యెవతె చెప్పునో ఆమెయే నా యజమానుని

కుమారునికి యెహోవా నియమించిన పిల్లయై యుండును గాకని మనవిచేసికొంటిని. 45 నేను నా హృదయములో అట్లు అనుకొనుట
చాలింపకముందే రిబ్కా భుజముమీద తన కడవను పెట్టుకొనివచ్చి ఆ బావిలోనికి దిగిపోయి నీళ్లు చేదుకొన వచ్చెను; అప్పుడు-నాకు
దాహమిమ్మని నేనామెను అడుగగా 46 ఆమె త్వరగా తన కడవను దించి -త్రాగుము, నీ ఒంటెలకును నీళ్లు పెట్టెదనని చెప్పెను గనుక
నేను త్రాగితిని; ఆమె ఒంటెలకును నీళ్లు పెట్టెను. 47 అప్పుడు నేను- నీవు ఎవరికుమార్తెవని యడిగినందుకు ఆమె -మిల్కా నాహోరు
నకు కనిన కుమారుడగు బెతూయేలు కుమార్తెనని చెప్పినప్పుడు, నేనామె ముక్కుకు కమ్మియును ఆమె చేతులకు కడియమును పెట్టి
48 నా తలవంచి యెహోవాకు మ్రొక్కి, అబ్రాహామను నా యజమానుని దేవుడైన యెహోవాను స్తోత్రము చేసితిని; ఏలయనగా ఆయన
నా యజమానుని యొక్క సహోదరుని కుమార్తెను అతని కుమారునికి తీసుకొనునట్లు సరియైన మార్గమందు నన్ను నడిపించెను.
49 కాబట్టి నా యజమానుని యెడల మీరు దయను నమ్మకమును కనుపరచినయెడల అదియైనను నాకు తెలియచెప్పుడి, లేనియెడల
అదియైనను తెలియచెప్పుడు; అప్పుడు నేనెటు పోవలెనో అటు పోయెదననగా 50 లాబాను బెతూయేలును -ఇది యెహోవా వలన
కలిగిన కార్యము; మేమైతే అవుననిగాని కాదనిగాని చెప్పజాలము; 51 ఇదిగో రిబ్కా నీ యెదుట నున్నది, ఆమెను తీసికొని రమ్ము;
యెహోవా సెలవిచ్చిన ప్రకారము ఈమె నీ యజమానుని కుమారునికి భార్య అగునుగాకని ఉత్తరమిచ్చిరి. 52 అబ్రాహాము సేవకుడు వారి
మాటలు విని యెహోవాకు సాష్టాంగ నమస్కారము చేసెను. 53 తరువాత సేవకుడు వెండి నగలను బంగారు నగలను వస్త్రములను తీ
సి రిబ్కాకు ఇచ్చెను; మరియు అతడు ఆమె సహోదరునికి తల్లికిని విలువగల వస్తువులు ఇచ్చెను.

***Rebekah and her relatives consent to her marriage.*** 24:29 And Rebekah had a brother, and his name *was* Laban: and Laban ran out unto the man, unto the well. 24:30 And it came to pass, when he saw the earring and bracelets upon his sister's hands, and when he heard the words of Rebekah his sister, saying, Thus spake the man unto me; that he came unto the man; and, behold, he stood by the camels at the well. 24:31 And he said, Come in, thou blessed of the LORD; wherefore standest thou without? for I have prepared the house, and room for the camels. 24:32 And the man came into the house: and he ungirded his camels, and gave straw and provender for the camels, and water to wash his feet, and the men's feet that *were* with him. 24:33 And there was set *meat* before him to eat: but he said, I will not eat, until I have told mine errand. And he said, Speak on. 24:34 And he said, I *am* Abraham's servant. 24:35 And the LORD hath blessed my master greatly; and he is become great: and he hath given him flocks, and herds, and silver, and gold, and menservants, and maidservants, and camels, and asses. 24:36 And Sarah my master's wife bare a son to my master when she was old: and unto him hath he given all that he hath. 24:37 And my master made me swear, saying, Thou shalt not take a wife to my son of the daughters of the Canaanites, in whose land I dwell: 24:38 But thou shalt go unto my father's house, and to my kindred, and take a wife unto my son. 24:39 And I said unto my master, Peradventure the woman will not follow me. 24:40 And he said unto me, The LORD, before whom I walk, will send his angel with thee, and prosper thy way; and thou shalt take a wife for my son of my kindred, and of my father's house: 24:41 Then shalt thou be clear from *this* my oath, when thou comest to my kindred; and if they give not thee *one,* thou shalt be clear from my oath. 24:42 And I came this day unto the well, and said, O LORD God of my master Abraham, if now thou do prosper my way which I go; 24:43 Behold, I stand by the well of water; and it shall come to pass, that when the virgin cometh forth to draw *water,* and I say to her, Give me, I pray thee, a little water of thy pitcher to drink; 24:44 And she say to me, Both drink thou, and I will also draw for thy camels: *let* the same *be* the woman whom the LORD hath appointed out for my master's son. 24:45 And before I had done speaking in mine heart, behold, Rebekah came forth with her pitcher on her shoulder; and she went down unto the well, and drew *water:* and I said unto her, Let me drink, I pray thee. 24:46 And she made haste, and let down her pitcher from her *shoulder,* and said, Drink, and I will give thy camels drink also: so I drank, and she made the camels drink also. 24:47 And I asked her, and said, Whose daughter *art* thou? And she said, The daughter of Bethuel, Nahor's son, whom Milcah bare unto him: and I put the earring upon her face, and the bracelets upon her hands. 24:48 And I bowed down my head, and worshipped the LORD, and blessed the LORD God of my master Abraham, which had led me in the right way to take my master's brother's daughter unto his son. 24:49 And now if ye will deal kindly and truly with my master, tell me: and if not, tell me; that I may turn to the right hand, or to the left. 24:50 Then Laban and Bethuel answered and said, The thing proceedeth from the LORD: we cannot speak unto thee bad or good. 24:51 Behold, Rebekah *is* before thee, take *her,* and go, and let her be thy master's son's wife, as the LORD hath spoken. 24:52 And it came to pass, that, when Abraham's servant heard their words, he worshipped the LORD, *bowing himself* to the earth. 24:53 And the servant brought forth jewels of silver, and jewels of gold, and raiment, and gave *them* to Rebekah: he gave also to her brother and to her mother precious things.

## ఇస్సాకు రిబ్కాను పరిగ్రహించిన విధము

54 అతడును అతనితోకూడనున్న మనుష్యులును అన్నపానములు పుచ్చుకొని అక్కడ ఆ రాత్రియంతయు నుండిరి. ఉదయమున
వారు లేచినప్పుడు అతడు- నా యజమానుని యొద్దకు నన్ను పంపించుడని చెప్పగా 55 ఆమె సహోదరుడును ఆమె తల్లియు - ఈ
చిన్నదాని పదిదినములైనను మా యొద్ద ఉండనిమ్ము, ఆ తరువాత ఆమె వెళ్లవచ్చుననిరి. 56 అప్పుడతడు-యెహోవా నాప్రయాణమును
సఫలము చేసెను గనుక నాకు తడవు కానీయక నన్ను పంపించుడి, నా యజమానుని యొద్దకు వెళ్లెదనని చెప్పినప్పుడు 57 వారు- ఆ
చిన్నదానిని పిలిచి, ఆమె యేమనునో తెలిసికొందమని చెప్పుకొని 58 రిబ్కాను పిలిచి-ఈ మనుష్యునితో కూడ వెళ్లెదవా అని ఆమె

నడిగినప్పుడు -వెళ్లెదననెను. 59 కాబట్టి వారు తమ సహోదరియైన రిబ్కాను ఆమె దాదిని అబ్రాహాము సేవకుని అతనితో వచ్చిన
మనుష్యులను సాగనంపినప్పుడు60 వారు రిబ్కాతో మా సహోదరీ, నీవు వేల వేలకు తల్లివగుదువు గాక, నీ సంతతివారు తమ పగవారి
గవినిని స్వాధీనపరచుకొందురు గాక అని ఆమెను దీవింపగా61 రిబ్కాయు ఆమె పనికత్తెలును లేచి ఒంటెల నెక్కి ఆ మనుష్యుని వెంబడి
వెళ్లిరి. అట్లు ఆ సేవకుడు రిబ్కాను తోడుకొని పోయెను. 62 ఇస్సాకు పొలములో బెయేర్ లహాయిరోయి మార్గమున వచ్చి దక్షిణ
దేశమందు కాపురముండెను. 63 సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింప బయలువెళ్లిత కన్నులెత్తి చూచినప్పుడు ఒంటెలు
వచ్చుచుండెను, 64 రిబ్కా కన్ను లెత్తి ఇస్సాకును చూచి ఒంటెమీద నుండి దిగి65 మనలనెదుర్కొనుటకు పొలములో నడుచుచున్న ఆ
మనుష్యుడెవరని దాసుని నడుగగా అతడు -ఇతడు నా యజమానుడని చెప్పెను గనుక ఆమె ముసుకు వేసికొనెను. 66 అప్పుడా
దాసుడు తాను చేసిన కార్యములన్నియు ఇస్సాకుతో వివరించి చెప్పెను. 67 ఇస్సాకు తల్లియైన శారా గుడారములోనికి ఆమెను తీసికొని
పోయెను. అట్లు అతడు రిబ్కాను పరిగ్రహింపగా ఆమె అతనికి భార్య ఆయెను; అతడు ఆమెను ప్రేమించెను. అప్పుడు ఇస్సాకు తన తల్లి
విషయమై దుఃఖనివారణపొందెను.

***The happy meeting and marriage of Isaac and rebekah***. 24:54 And they did eat and drink, he and the men that *were* with him, and tarried all night; and they rose up in the morning, and he said, Send me away unto my master. 24:55 And her brother and her mother said, Let the damsel abide with us *a few* days, at the least ten; after that she shall go. 24:56 And he said unto them, Hinder me not, seeing the LORD hath prospered my way; send me away that I may go to my master. 24:57 And they said, We will call the damsel, and enquire at her mouth. 24:58 And they called Rebekah, and said unto her, Wilt thou go with this man? And she said, I will go. 24:59 And they sent away Rebekah their sister, and her nurse, and Abraham’s servant, and his men. 24:60 And they blessed Rebekah, and said unto her, Thou *art* our sister, be thou *the mother* of thousands of millions, and let thy seed possess the gate of those which hate them. 24:61 And Rebekah arose, and her damsels, and they rode upon the camels, and followed the man: and the servant took Rebekah, and went his way. 24:62 And Isaac came from the way of the well Lahai-roi; for he dwelt in the south country. 24:63 And Isaac went out to meditate in the field at the eventide: and he lifted up his eyes, and saw, and, behold, the camels *were* coming. 24:64 And Rebekah lifted up her eyes, and when she saw Isaac, she lighted off the camel. 24:65 For she *had* said unto the servant, What man *is* this that walketh in the field to meet us? And the servant *had* said, It *is* my master: therefore she took a vail, and covered herself. 24:66 And the servant told Isaac all things that he had done. 24:67 And Isaac brought her into his mother Sarah’s tent, and took Rebekah, and she became his wife; and he loved her: and Isaac was comforted after his mother’s *death.*